క్లుప్తంగా

2న స్వాతినక్షత్ర కల్యాణం

చివ్వెంల : మండల పరిధిలోని ఉండ్రుగొండ శ్రీ లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో ఫిబ్రవరి 2వ తేదీన స్వాతి నక్షత్ర కల్యాణం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరిసర ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

వినాయకుడి ఆలయంలో దామోదర్ రెడ్డి పూజలు



పూజలు చేస్తున్న రాంరెడ్డి దామోదర్ రెడ్డి

చివ్వెంల : మండల పరిధిలోని గుంజలూరు గ్రామ శివారులోని వినాయకుడి ఆలయంలో బుధవారం మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ధరావత్ వీరన్న నాయక్, కొప్పుల వేణారెడ్డి, లింగారెడ్డి, అంజయ్య, శ్రీనివాసాచారి పాల్గొన్నారు.

వక్ఫ్ బోర్డు భూముల సర్వే

ఆత్మకూర్(ఎస్) : మండల పరిధిలోని ఏపూరులో బుధవారం మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ అంజయ్య, సర్వేయర్ వెంకటేశ్వర్లు వక్ఫ్ బోర్డు అధికారులు షేక్ మహ్మద్, సర్వేయర్ వాజీద్‌తో కలిసి సర్వే నిర్వహించారు. గ్రామంలోని వక్ఫ్‌బోర్డు భూమి ఆక్రమణకు గురైందని గ్రామానికి చెందిన వ్యక్తి లోకాయుక్తలో ఫిర్యాదు చేయగా.. లోకాయుక్త ఆదేశాల మేరకు బుధవారం సర్వే నిర్వహించారు. సర్వే ఆధారంగా నివేదికను లోకాయుక్తకు అందిస్తామని అధికారులు తెలిపారు.

గోదావరి జలాల నిలిపివేత

అర్వపల్లి : ప్రస్తుత యాసంగి సీజన్‌కుగాను జిల్లాకు వస్తున్న గోదావరి జలాలు బుధవారం ఉదయంతో నిలిచిపోయాయి. రెండో విడతలో జనవరి 23 నుంచి 31 వరకు విడుదల చేశారు. తిరిగి మళ్లీ వారబంది విధానంలో ఈ నెల 7 నుంచి 14 వరకు మూడో విడతగా వారం పాటు గోదావరి జలాలు రానున్నాయని నీటి పారుదల శాఖ అధికారులు తెలిపారు.

లంబాడీల ఐక్య వేదిక జిల్లా కార్యదర్శిగా మోహన్



ఆత్మకూర్ (ఎస్) : లంబాడీల ఐక్య వేదిక సూర్యాపేట జిల్లా కార్యదర్శిగా మండల పరిధిలోని బోత్యాతండాకు చెందిన భుక్యా మోహన్‌నాయక్ నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోత్‌రమేష్ నాయక్ ద్వారా నియామకపత్రం అందుకున్నారు.

ఓటు నమోదు చేసుకోవాలి

నాగారం : ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటుకు అర్హులైన పట్టభద్రులు తమ ఓటుహక్కును నమోదు చేసుకోవాలని మండల కాంగ్రెస్ సేవాదళ్ యంగ్ బ్రిగేడ్ అధ్యక్షుడు షేక్ అక్బర్‌పాషా కోరారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. గతంలో ఓటు హక్కు కలిగి ఉన్న వారు కూడా మళ్లీ కొత్తగా దరఖాస్తులు చేసుకోవాలన్నారు. 01-11-2020లోపు డిగ్రీ పూర్తిచేసిన పట్టభద్రులు ఈ నెల 6వ తేదీలోపు దరఖాస్తులు అందించాలని సూచించారు. ఆయనతో పాటు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

నాగారం : విద్యుత్ సబ్‌స్టేషన్‌లలో మరమ్మతుల కారణంగా మండలంలోని వివిధ గ్రామాల్లో గురువారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్‌శాఖ ఏఈఈ మహేంద్రకుమార్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఫణిగిరిలోని 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు, విద్యుత్ లైన్లకు తగులుతున్న చెట్ల కొమ్మలను తొలగించే కార్యక్రమంలో భాగంగా ఫణిగిరి, మామిడిపల్లి, ఈటూరు, అనంతరం, మాలిపురం గ్రామాల్లో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని తెలిపారు.

ఆలయ అభివృద్ధిలో నిర్లక్ష్యం

నూతనకల్ : మిర్యాల గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ రక్షణలో అధికారులు, పాలకమండలి సభ్యులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇటీవల వర్షాలకు ఆలయ ప్రహరీ కూలిపోగా నేటికీ మరమ్మతులు చేపట్టలేదన్నారు. ఆలయానికి చెందిన 102 ఎకరాల భూమి ద్వారా కౌలు రూపంలో రూ. 4.50లక్షల ఆదాయం వస్తున్నప్పటికీ పాలక వర్గ సభ్యులు, అధికారులు మాత్రం ఆలయ అభివృద్ధిని పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రహరీ నిర్మాణానికి చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు. ఈ విషయమై దేవాదాయ శాఖ అధికారి కుశలయ్యను వివరణ కోరగా.. గత ఐదేళ్లుగా పాలక మండలి సభ్యులు కౌలుద్వారా వచ్చే డబ్బులను దేవాదాయ అధికారులకు ఇవ్వడంలేదని తెలిపారు. ఆ డబ్బును వారు తమ ఇష్టానుసారంగా ఖర్చు చేస్తున్నారని, దీని వల్ల ఆలయ అభివృద్ధికి నిధుల కొరత ఏర్పడిందని అన్నారు. ప్రహరీ నిర్మాణానికి రెండు, మూడు రోజుల్లో చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.

అన్నివర్గాల సంక్షేమమే ధ్యేయం



నూతనకల్ : భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సామేల్



తిరుమలగిరిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మందుల సామేల్

నూతనకల్ : రాష్ట్రంలో అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో 70మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. అలాగే కోమటిరెడ్డి ప్రతీక్‌రెడ్డి ఫౌండేషన్ ద్వారా రూ. 50లక్షల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న గ్రామ పంచాయతీ భవనం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. వివిధ గ్రాంట్‌ల ద్వారా మంజూరైన రూ.70లక్షల నిధులతో చేపడుతున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ భూరెడ్డి కళావతిసంజీవరెడ్డి, జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి, సర్పంచ్ తీగల కరుణశ్రీగిరిధర్‌రెడ్డి, ఎంపీటీసీ పన్నాల రమామల్లారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి, తహసీల్దార్ ఎం.శ్రీనివాసరావు, ఎంపీడీఓ ఇందిర, కట్టా మల్లారెడ్డి, పగిళ్ల అశోక్‌రెడ్డి, అంజయ్య, మధు పాల్గొన్నారు.

తెలంగాణ కోసం పోరాడిన వ్యక్తి 'కోమటిరెడ్డి'

తిరుమలగిరి : తెలంగాణ సాధన కోసం మంత్రి పదవికి రాజీనామా చేసిన చరిత్ర కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిది అని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. బుధవారం తిరుమలగిరిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ కోసం 14 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసిన వ్యక్తి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అని, అలాంటి వ్యక్తిని మాజీ మంత్రి జగదీష్ రెడ్డి విమర్శించడం హాస్యాస్పదమన్నారు. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిపై ఇష్టానుసారంగా మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. గత బీఆర్‌ఎస్ పాలనలో జగదీష్‌రెడ్డి భూ కబ్జాలు, ఇసుక మాఫియాతో వేల కోట్లు సంపాదించాడని ఆరోపించారు. మంత్రి కానప్పుడు ఆస్తి ఎంత ఉంది.. ఇప్పుడు ఎంత ఆస్తి ఉందో జగదీష్‌రెడ్డి ప్రజలకు చెప్పాలని అన్నారు. శంషాబాద్‌లో ఫామ్ హౌస్‌లు ఎలా వచ్చాయో ప్రజలందరికీ తెలుసన్నారు. తెలంగాణను బీఆర్‌ఎస్ ప్రజా ప్రతినిధులు దోపిడీ చేశారని విమర్శించారు. ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు వై.నరేష్, రాజయ్య, మూల అశోక్‌రెడ్డి, జమ్మిలాల్, శాతవాహనరావు, పేరాల వీరేష్, బత్తుల శ్రీను, లక్ష్మయ్య, జనార్దన్, భాస్కర్, వెంకన్న పాల్గొన్నారు.

గ్రానైట్ లీజ్ రద్దు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

తొండ గ్రామ పంచాయతీ పరిధిలోని భూమిని పటేల్ గ్రానైట్ కంపెనీకి ఇచ్చిన లీజ్ అగ్రిమెంట్‌ను వెంటనే రద్దు చేయాలని తొండ గ్రామానికి చెందిన ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు బుధవారం ఎమ్మెల్యే మందుల సామేల్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. తొండ గ్రామ పంచాయతీ పరిధిలోని సర్వే నంబర్ 98లో ఉన్న 4.57 హెక్టార్ల భూమిని ఎలాంటి సమాచారం లేకుండా, గ్రామ పంచాయతీ తీర్మానం లేకుండా పటేల్ గ్రానైట్ కంపెనీకి లీజుకు ఇచ్చారని తెలిపారు. ప్రస్తుతం ఈ సర్వే నంబర్‌లో రైతు వేదిక, డంపింగ్ యార్డు, క్రీడా ప్రాంగణం, దేవుని గుడి, పశువుల సంత, ఐకేపీ కొనుగోలు కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. ఈ లీజ్‌ను వెంటనే రద్దు చేయించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ నెమురుగొమ్ముల శాతవాహనరావు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

బౌద్ధక్షేత్రాన్ని అభివృద్ధి చేయాలని వినతి



వినతిపత్రం ఇస్తున్న వీరమల్లు యాదవ్

నాగారం : ఫణిగిరి బౌద్ధక్షేత్రాన్ని అభివృద్ధి చేసి, ప్రపంచ స్థాయి పర్యాటక ప్రాంతంగా మార్చాలని ఫణిగిరి గ్రామానికి చెందిన బోధిసత్వ ఫౌండేషన్ అధ్యక్షుడు, కాంగ్రెస్ నాయకుడు పులిగిల్ల వీరమల్లు యాదవ్ బుధవారం హైదరాబాద్‌లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన బౌద్ధక్షేత్రం కొండపైకి వెళ్లడానికి మెట్ల సౌకర్యం, మౌలిక వసతులు, గ్రామం నుంచి బౌద్ధక్షేత్రం వరకు బీటీ రోడ్డు సౌకర్యం కల్పించాలని వినతిపత్రంలో కోరినట్లు తెలిపారు. గత ప్రభుత్వం బౌద్ధక్షేత్రాన్ని అభివృద్ధి చేస్తామని చెప్పి విస్మరించిందన్నారు. ఫణిగిరి బౌద్ధక్షేత్రం వద్ద జరిపిన తవ్వకాల్లో బయల్పడిన బౌద్ధ సంపద అత్యంత ప్రాచీన చరిత్ర కలిగిందన్నారు. ఫణిగిరి బౌద్ధక్షేత్రాన్ని సందర్శించడానికి విదేశాల నుంచి పర్యాటకులు వస్తుంటారని తెలపారు. ఈ విషయంపై మంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు.

ఆర్టీసీ ట్రాఫిక్ సీఐపై చర్యలు తీసుకోవాలి



డిపో ఎదుట ఆందోళన చేస్తున్న కార్మికులు

భానుపురి : కార్మికులపై వేధింపులకు పాల్పడుతున్న సూర్యాపేట ఆర్టీసీ డిపో ట్రాఫిక్ సీఐ నాగశ్రీపై చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం సూర్యాపేట ఆర్టీసీ డిపో ఎదుట ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఆర్టీసీ డిపో ట్రాఫిక్ సీఐ నాగశ్రీ తన ఇష్టానుసారంగా డ్యూటీ చార్ట్‌లు వేస్తూ కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తోందన్నారు. 2019 సమ్మెకు సంబంధించి 14 మంది డిపో కార్మికులపై కేసులు నమోదు కాగా వారు కోర్టుకు హాజరుకావాల్సి ఉందని తెలిపారు. కానీ ఆమె ఇవేమీ పట్టించుకోకుండా డ్యూటీకి రావాల్సిందే అంటూ వేధిస్తోందన్నారు. సూర్యాపేట డిపోలో చాలాకాలంగా సూపర్‌వైజర్లు, ఏడీసీలు పాతుకుపోయి కార్మికులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని చెప్పారు. సూపర్‌వైజర్లు అక్రమ వసూళ్లకు తెర లేపారని, దీనిపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్మికులపై యాజమాన్యం మొండి వైఖరిని అవలంబిస్తోందన్నారు. తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ జేఏసీ నాయకులు బత్తుల సుధాకర్, అంజయ్య, లచ్చయ్య, ఎస్సీ సైదులు, ఉప్పల లక్ష్మయ్య, మధుసూదన్ రావు, వెంకన్న, గుండు రమేష్, సైదులు, వెంకటేశ్వర్లు, లింగయ్య, ఎమ్మార్ స్వామి, శ్రీ కంఠం, సుజాత తదితరులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం దారి మళ్లిస్తే చర్యలు



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ కృష్ణయ్య

భానుపురి : రేషన్ బియ్యం పక్కదారి మళ్లిస్తే డీలర్లపై చర్యలు తప్పవని సూర్యాపేట ఆర్డీఓ సీహెచ్ కృష్ణయ్య హెచ్చరించారు. బుధవారం సూర్యాపేట ఆర్డీఓ కార్యాలయంలో రేషన్ డీలర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి నెలా రేషన్ బియ్యాన్ని గడువులోపు లబ్ధిదారులకు పంపిణీ చేయాలని సూచించారు. లబ్ధిదారులను ఇబ్బందులకు గురి చేయకుండా సక్రమంగా పంపిణీ చేయాలన్నారు. అక్రమంగా బియ్యం వ్యాపారం చేస్తే డీలర్లకు షోకాజ్ నోటీసులు అందజేస్తామని, సస్పెండ్ చేస్తామని, డీలర్‌షిప్ తొలగిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సూర్యాపేట తహసీల్దార్ పి.శ్యామ్‌సుందర్ రెడ్డి, సూర్యాపేట, తుంగతుర్తి డీటీసీఎస్ అధికారులు, రేషన్ డీలర్ల అసోషియేషన్ మెంబర్లు పాల్గొన్నారు.

చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలి



మాట్లాడుతున్న పోలోజు మహేష్‌చారి

సూర్యాపేటటౌన్ : చట్టసభల్లో జనాభా దామాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని బీసీ విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోలోజు మహేష్‌చారి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఫిబ్రవరి 5, 6వ తేదీల్లో ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద పార్లమెంట్ ముట్టడి, మహాధర్నా కార్యక్రమాలకు బీసీలంతా తరలిరావాలని కోరారు. దేశంలో ఏడుశాతం ఉన్న అగ్రవర్ణ కులాల్లో రెండు శాతంకు మించి పేదలు లేరని, విద్యా ఉద్యోగాలలో అగ్రవర్ణ పేదలకు పది శాతం రిజర్వేషన్ల కల్పించడం సామాజిక న్యాయ స్ఫూర్తికి విరుద్ధమన్నారు. ప్రజాస్వామ్య దేశంలో మెజార్టీ ప్రజలైన బీసీలకు చట్ట సభల్లో రిజర్వేషన్లు లేకపోవడం సరికాదని తెలిపారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు వరాల సాయి, మల్లేష్, నవీన్, సైదులు, వరుణ్, శశిప్రీతం, నగేష్ పాల్గొన్నారు.

ప్రజాగాయకుడు గద్దర్‌కు ఘన నివాళులు



నివాళులర్పిస్తున్న వివిధ సంఘాల నాయకులు

అర్వపల్లి : ప్రజాగాయకుడు గద్దర్ జయంతిని అర్వపల్లిలో వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గద్దర్ చేసిన త్యాగాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సీపీయూఎస్ఐ (ఆర్ఎం) రాష్ట్ర అధికారి ప్రతినిధి చామకూరి నర్సయ్య, ఎంసీపీఐ(యూ) డివిజన్ ఇన్‌చార్జ్ ఈదురు వీరపాపయ్య, సామాజిక అధ్యయన వేదిక అధ్యక్షుడు దడిపల్లి వెంకట్, ఓయూ జేఏసీ నాయకుడు నోముల వంశీ, బింగి శ్రీకాంత్, మామిడి సురేష్, జీడి రవి, సురేష్, లక్ష్మినారి, శేఖర్, గిరి, శ్రీధర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల పరిశీలన



ఆత్మకూర్ (ఎస్) : అంగన్‌వాడీ కేంద్రంలో రికార్డులను పరిశీలిస్తున్న ఇన్‌చార్జ్ ఆర్డీఓ



నూతనకల్ : అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ ఎం. శ్రీనివాసరావు

ఆత్మకూర్ (ఎస్) : ప్రభుత్వం సరఫరా చేసే పౌష్టికాహారాన్ని అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు క్రమం తప్పకుండా అందించాలని ఇన్‌చార్జ్ ఆర్డీఓ, స్థానిక తహసీల్దార్ కృష్ణయ్య అన్నారు. బుధవారం ఇస్తాళపురం అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. అనంతరం మండల కేంద్రంలోని పల్లె ప్రకృతి వనం, వన నర్సరీలోని మొక్కలను, నెమ్మికల్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో హాజరు పట్టికను, రేషన్ డీలర్ షాపుల రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట ఆర్ఐ అంజయ్య ఉన్నారు.

నూతనకల్ : మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని చిల్పకుంట్లలో అంగన్‌వాడీ కేంద్రం, రేషన్ దుకాణాలను తహసీల్దార్ ఎం.శ్రీనివాసరావు, ఎంపీడీఓ ఇందిర బుధవారం పరిశీలించారు. కోరారు. ఈ సందర్భంగా మాట్లాడారు. పౌష్టికాహార లోపంతో బాలింతలు, చిన్నారులు అనారోగ్యానికి గురికాకూడదనే ఆలోచనతో ప్రభుత్వం అంగన్‌వాడీల ద్వారా పౌష్టికాహారం అందిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ప్రసాద్, పీఆర్ఏఈ లావణ్య, అంగన్‌వాడీ టీచర్లు బత్తుల రేణుక పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



విద్యార్థులకు ప్లేట్లు అందిస్తున్న దాతలు



స్టడీ మెటీరియల్ అందజేస్తున్న నాయకులు

మద్దిరాల : కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు చల్లా తేజ ఆదేశానుసారం మండల పరిధిలోని కుక్కడం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గోరెంట్ల ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి విద్యార్థులకు బుధవారం ఆ పార్టీ నాయకులు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో మద్దెల భిక్షపతి, మాన్‌సింగ్, పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపెల్లి సురేష్‌గౌడ్, కంఠం, పెద్ద వెంకటేశ్వర్లు, రామ్మూర్తి, కోడి కుమార్‌యాదవ్, మల్లం సతీష్, మద్దెల రాములు, నాగరాజు పాల్గొన్నారు.

ఆత్మకూర్ (ఎస్) : ఆత్మకూరు గ్రామానికి చెందిన బైరెడ్డి పోతన్‌రెడ్డి తన కుమారుడు బైరెడ్డి విహన్ రెడ్డి మొదటి పుట్టినరోజు సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ సెంటర్‌లో విద్యార్థులకు బుధవారం ప్లేట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం నాగలక్ష్మి, ఉపాధ్యాయులు సంతోష్ కుమార్, వనజ, ప్రభాకర్, యాదగిరి, గౌసియా, బైరెడ్డి వెంకటరెడ్డి, చందా కృష్ణమూర్తి, పందిరి మాధవరెడ్డి, గుండ్ల లింగయ్య, అబ్బగాని మధు, గునగంటి వెంకన్న పాల్గొన్నారు.

సర్పంచ్, వార్డు మెంబర్లకు సన్మానం



తుంగతుర్తిలో సర్పంచ్‌లను సన్మానిస్తున్న ఎంపీపీ గుండగాని కవిత



నూతనకల్ : సర్పంచ్‌లను సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



తిరుమలగిరి : తొండ గ్రామంలో సర్పంచ్, వార్డు మెంబర్లను సన్మానిస్తున్న అధికారులు

తిరుమలగిరి : తొండ గ్రామంలో ఐదేళ్ల పదవీ కాలం పూర్తి చేసుకున్న పాలక వర్గం సర్పంచ్, వార్డు సభ్యులను గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో బుధవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ నెమురుగొమ్ముల శాతవాహన రావు, గ్రామ కార్యదర్శి యాకూబ్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ రామాంజనేయులు, ఉప సర్పంచ్ వెంకన్న, పుల్లయ్య, రామారావు, రాము గౌడ్ పాల్గొన్నారు.

అర్వపల్లి : మంచి సేవలందించినప్పుడే ప్రజల్లో గుర్తింపు వస్తుందని ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్ అన్నారు. సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో మండలంలోని సర్పంచ్‌లకు బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కతురోజు ఉమేష్, ఎంపీఓ సందీప్‌కుమార్, సిబ్బంది వెంకటేశ్వర్లు, ఎం.నవీన్, సర్పంచ్‌లు ఉషారాణి, ఉపేంద్ర, స్వాతి, సుజాత, శాంతమ్మ, నర్సయ్య, బాబు, కరుణాకర్, బుచ్చయ్య, సురేష్, మాణిక్యం, పద్మ, పీరమ్మ, వెంకటమ్మ, ఎంపీటీసీ గీతాసురేష్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నాగారం : ప్రజాసేవ చేసిన వారికి ఎల్లప్పుడూ గుర్తింపు లభిస్తుందని ఎంపీపీ కూరం మణివెంకన్న, వైస్ ఎంపీపీ గుంటకండ్ల మణిమాల అన్నారు. సర్పంచ్‌ల పదవీ విరమణ సందర్భంగా బుధవారం నాగారం మండల కేంద్రంలోని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి నివాసంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అనంతరం సర్పంచ్‌లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు చిప్పలపల్లి స్వప్న, యారాల నర్సింహారెడ్డి, కుంభం కర్ణాకర్, తీగుళ్ల సరిత ప్రశాంత్, బోయిని శోభలింగమల్లు, పేరాల సరితయాదగిరి, గట్టు నర్సింహారెడ్డి, గణేష్, నాగుల్‌మీనా, వేర్పుల పాలయ్య, సుధాకర్, బిళ్ల పుష్పమాల సత్తిరెడ్డి, నాయకులు చిప్పలపల్లి సోమయ్య, పసుపులేటి వెంకట్‌రెడ్డి, మల్యాల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ (ఎస్) : ఐదేళ్లుగా పదవిలో ఉండి గ్రామ పంచాయతీల అభివృద్ధికి పాటుపడిన సర్పంచ్‌లను మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మర్ల స్వర్ణలత మాట్లాడారు. అనంతరం సర్పంచ్‌లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మల్సూర్ నాయక్, ఏపీఓ సంజీవయ్య, సూపరింటెండెంట్ దయాకర్ రెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : గ్రామాల అభివృద్ధికి సర్పంచ్‌లు ఎంతో కృషి చేశారని ఎంపీపీ గుండగాని కవితరాములుగౌడ్ అన్నారు. సర్పంచ్‌ల పదవీ కాలం ముగియడంతో బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో వారిని సన్మానించారు. అలాగే బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో సర్పంచ్‌లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, ఎంపీడీఓ భీంసింగ్, వైస్‌ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, ఆయా గ్రామాల సర్పంచ్‌లు పాల్గొన్నారు.

నూతనకల్ : గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర కీలకమని ఎంపీపీ భూరెడ్డి కళావతిసంజీవరెడ్డి, జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఐఎల్ఆర్ ఫంక్షన్ హాల్‌లో సర్పంచ్‌లకు నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాట్లాడారు. అనంతరం సర్పంచ్‌లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు చూడి లింగారెడ్డి, తహసీల్దార్ ఎం.శ్రీనివాసరావు, ఎంపీడీఓ ఇందిర, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యదర్శులు పాల్గొన్నారు.



అర్వపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో..



నాగారంలో..



ఆత్మకూరులో..

కాంగ్రెస్ గెలుపులో సోషల్ మీడియా కీలకం

తుంగతుర్తి : రాష్ట్రంలో కాంగ్రెస్ గెలుపులో సోషల్ మీడియా కీలకంగా పనిచేసిందని, వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా సోషల్ మీడియా కీలకంగా పనిచేస్తుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ పెట్టం నవీన్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో జరిగిన సోషల్‌మీడియా సమీక్షా సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా సోషల్ మీడియా సభ్యులు పనిచేయాని సూచించారు. ఈ సమావేశంలో భువనగిరి పార్లమెంట్ సోషల్ మీడియా ఇన్‌చార్జ్ భార్గవ్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొండరాజు, రామడుగు నవీన్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు తిరుమలప్రగడ కిషన్‌రావు, అజయ్, నరేష్, రాంబాబు, అబ్దుల్, హుస్సేన్, రాములు, సిద్ధిక్ పాల్గొన్నారు.

మారోజు వీరన్న జయంతి



తిరుమలగిరిలో మారోజు వీరన్న జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న నాయకులు

తిరుమలగిరి : తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు మారోజు వీరన్న 62వ జయంతి ఉత్సవాలను బుధవారం తిరుమలగిరిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ శ్రీకాంత్ రాజ్ మాట్లాడారు. ప్రతి ఒక్కరూ మారోజు వీరన్న ఆశయాలను సాధించాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రవీందర్, దీన్‌దయాళ్, మధు, వెంకన్న, అడ్డబొట్టు చారి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

కస్తూరిబా పాఠశాలకు ఫ్యాన్లు అందజేత

సూర్యాపేట రూరల్ : సూర్యాపేట మండల పరిధిలోని ఇమాంపేట కస్తూరిబా మైనార్టీ గురుకుల పాఠశాలకు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి ఆదేశానుసారం సూర్యాపేట పట్టణానికి చెందిన 48వ వార్డు కౌన్సిలర్ వెలుగు వెంకన్న బుధవారం 10ఫ్యాన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పిల్లల రమేష్‌నాయుడు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులకు ఉచిత బీమా

అర్వపల్లి : భవన నిర్మాణ కార్మికులకు రాంకో సిమెంట్ కంపెనీ ఉచిత ఆరోగ్య బీమా సౌకర్యం కల్పిస్తోందని ఆ కంపెనీ అధికారులు గుగులోతు బాలకృష్ణ, సాయి శంకర్ చెప్పారు. అర్వపల్లికి చెందిన భవన నిర్మాణ మేస్త్రీ అరిగె నాగరాజు అనారోగ్యానికి గురి కావడంతో రాంకో కంపెనీ నుంచి ఉచిత బీమా ద్వారా మంజూరైన రూ. 25 వేల చెక్కును బుధవారం అతడికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కంపెనీ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులకు అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక డీలర్ మొరిశెట్టి రామ్మూర్తి, ఎల్లేష్, సంతోష్, మేస్త్రీలు కూర జహంగీర్, పాల్వాయి లింగమల్లు, కుంభం మధుసూదన్ పాల్గొన్నారు.

ఎస్ఐ బాధ్యతల స్వీకరణ

ఆత్మకూర్ (ఎస్) : ఆత్మకూరు నూతన ఎస్ఐగా వై.సైదులుగౌడ్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న కట్టా వెంకట్ రెడ్డిని సూర్యాపేట జిల్లా వీఆర్‌కు బదిలీ చేశారు. ఆ స్థానంలో నాగారం ఎస్ఐగా పనిచేస్తున్న సైదులును నియమించారు.

నూతన ఎస్ఐలకు సన్మానం

అర్వపల్లి : అర్వపల్లి నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన ఇందనూరి మహేందర్‌నాథ్‌ను బుధవారం తుంగతుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నిద్ర సంపత్‌నాయుడు, కోడూరు సర్పంచ్ గుయ్యని బాబు కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గ్రామాల్లో యువకుల భవిష్యత్ పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు.

మద్దిరాల : మద్దిరాల నూతన ఎస్ఐగా పదవీ బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ మధును కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పచ్చిపాల వెంకన్న బుధవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొమ్ము అంజయ్య పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని దూపహాడ్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పత్తిపాక రామయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో బుధవారం మృతుడి కుటుంబాన్ని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి పరామర్శించారు. మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తూముల భుజంగరావు, కొప్పుల వేణారెడ్డి, పోతు భాస్కర్, పార్టీ మండల అధ్యక్షుడు తూముల సురేష్‌రావు, అడ్డి కేశవులు, సైదులు, సందీప్, జనార్దన్, మధు, వినయ్, వీరయ్య, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

పౌరులందరికీ సమాన హక్కులు

అర్వపల్లి : రాజ్యాంగం పౌరులందరికీ సమాన హక్కులు కల్పించిందని లోయపల్లి సర్పంచ్ గాదరి శాంతమ్మ అన్నారు. మండల పరిధిలోని లోయపల్లి గ్రామ ఎస్సీకాలనీలో బుధవారం పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. రెండు గ్లాసుల విధానం, అంటరానితనం నిషేధం, దళితులకు దేవాలయాల్లో ప్రవేశంపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గిర్దావర్ బి. కరుణాకర్, పంచాయతీ కార్యదర్శి భద్రమ్మ, ఉపసర్పంచ్ వీరస్వామి, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

మృతురాలికి నివాళి

అర్వపల్లి : తిమ్మాపురం గ్రామానికి చెందిన ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్ తల్లి బొడ్డు అయ్యమ్మ అంత్యక్రియలను బుధవారం గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మృతురాలికి బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్, సూర్యాపేట జెడ్పీటీసీ జీడి భిక్షం, వైస్ ఎంపీపీ మారిపెద్ది భవాని, సర్పంచ్ పాలెల్లి సురేష్, పోలెబోయిన కిరణ్ నివాళులర్పించారు.